

# నకిలీ రశీదుల పట్టివేత

**సూర్యాపేట టౌన్ మార్చి 12 మనం న్యూస్:** మున్సిపల్ కార్యలయంలో గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ రశీదులను ప్రింట్ చేసి పట్టణంలోని దుకాణాదారుల నుండి బిల్లులు వసూలు చేసుకుంటున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది జవాను హన్మంత్ నాయక్‌ను ఆదివారం విధుల నుండి తొలగిస్తు, పోలీసులకు పిర్యాధు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మున్సిపల్ కార్యలయ సిబ్బంది ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలంటు వ్యాపారుల దుకాణాలకు వెళ్లగా వారు అప్పటికే లైసెన్స్ రుసుం చెల్లించామని, చెప్పి నకిలీ రసీదును చూపడంతో ఆ రసీదు అసలైన రసీదులాగా కనపడకపోవడంతో సంబంధిత జ వాను హన్మంతు నిలదీయగా తను చేసిన తప్పును ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. గతంలోని క మిషనర్‌ల సంతకాలను పోర్జరీ చేసి ఈ తంతును చేసినట్లు ఒప్పుకున్నాడని, ఇంకా ఇందులో ఎవరెవరి పాత్రలు ఉన్నాయో పోలీసు విచారణలో తెలుతుందని, నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**జాజిరెడ్డిగూడెం, మార్చి12(మనం న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నిర్వాహకుడు కేతిరెడ్డి శివారెడ్డి అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో అనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి జ్ఞాపకర్థాం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో రేఖల సైదులు, అనిరెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్తీకర్‌రెడ్డి, నరేష్, గణేష్, వీరయ్య, సాయి పాల్గొన్నారు.



## సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ద్వాదశ ఆదిత్య క్షేత్రం

**జాజిరెడ్డిగూడెం, మార్చి12(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండ జ్యోతి స్వరూప సూర్యా నారాయణస్వామి దేవాలయంలో ఆదివారం క్షేత్ర ద్వాదశ ఆదిత్య క్షేత్రం కావడంతో క్షేత్రానికి భక్తులు పొటెత్తడం జరిగింది. తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకము అర్చన అలంకరణ నిర్వహించడం జరిగింది. ఆనంతరం స్వామి వారికి మహాసౌర యాగం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

**చింతపల్లి మార్చి 12(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధించిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో12 వార్డు సభ్యురాలు మహ్మద్ రఫీయా ఖలీల్ స్వగృహంలో ఆదివారం అల్పాహారం చేశారు. ఈ సందర్భంగాదంపతులు బాలునాయక్‌ను శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరిభవానీ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి మాజీ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్యగౌడ్, సీనియర్ నాయకులు దొంతం సంజీవరెడ్డి, హరినాయక్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, బాణాల దయకర్, బాదేపల్లిశ్రీకాంత్ గౌడ్, మొగుతాల మహేష్, పాలకూర్ల రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి

**చింతపల్లి మార్చి 12(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని పాత మాల్‌గ్రామ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ అన్నారు. చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) పట్టణానికిచెందిన శ్రీకృష్ణ పరమాత్మ భక్తుడు ప్రొద్దుటూరి దేవేందర్ లలిత దంపతులు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగాగుట్టపై భగద్గీత, విష్ణుసహస్రనామ, లలిత, రామయాణం, పుస్తకాలను భక్తులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు చిన్నోళ్ల జంగమ్మ,కంకణాల ప్రవీణ, గొడుకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేవాలయాభివృద్ధికీ కృషి: ఎమ్మెల్యే



**చింతపల్లి మార్చి 12(మనం న్యూస్):** దేవాలయాభివృద్ధికీ తన వంతుగా కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) కొండపై తన స్వంత నిధులు రూ. 10 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ భవనానికి శంకుస్థాపన ఆదివారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్, ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, అండేకార్ హరిప్రసాద్, కంకణాల రాజు, రాచమళ్ల కార్తిక్, చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, గొడుకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్, గొడకొండ్ల గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహ, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం



**సూర్యాపేట టౌన్ మార్చి 12 మనం న్యూస్:** అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యాన్ని అందించనున్నట్లు పట్టణంలోని కుడ కుడ రోడ్డులో గల సిగ్మా న్యూరో స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఆదివారం 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆసుపత్రిలో పక్షవాతం, మెదడు, నరాలకు సంబంధించిన వ్యాధులపై తక్కువ ఖర్చుతో అత్యాధుని వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మెరుగైన వైద్యం కొరకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా సూర్యాపేట పరిసర ప్రాంతాల ప్రజలు చేరువలో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చిరంజివి, సిబ్బంది శివకృష్ణ, శివ, సునీత, సంధ్య, రవి, నరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే జోడో యాత్రను విజయవంతం చేయాలి



**తిరుమలగిరి మార్చి 12 మనం న్యూస్:** మండల కేంద్రంలో త్వరలో నిర్వహించబోయే హాత్ సే జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ అన్నారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర ధరలను తగ్గిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకుర్తి రాజయ్య, అమరేందర్‌రెడ్డి, ఎంపిటిసి ధరావత్ జుమ్మిలాల్, సర్పంచ్‌లు రమోజీ, ప్రేమ్‌ప్రసాద్, లాక్య, నర్సయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో సత్తా చాటిన మేరీ పాఠశాల విద్యార్థులు



**తుంగతుర్తి మార్చి 12 మనం న్యూస్:** ఖమ్మంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ పల్లా జాన్ రాములు మెమోరియల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరటే పోటీల్లో మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి, వైస్ ప్రిన్సిపాల్ రిన్సీ, కారాటే మాస్టర్ రాజ్‌కుమార్‌లు తెలిపారు. చాంపియన్ షిప్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎం మహాలక్ష్మీ, ప్రత్యూష, వర్షిని, మనోజ్, అఖిలేష్‌లను అభినందించారు.

## సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



**తుంగతుర్తి మార్చి 12 మనం న్యూస్:** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం 15వ ఆర్థిక సంఘం నుండి రూ. 3లక్షల వ్యయంతో సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎమ్మెల్యే గాదరి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రతి గ్రామానికి చెందిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిట్ట గడుపుల అనూక్, ఎంపిటిసి వంటల కృష్ణ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, సోమయ్య, మణెమ్మ, మల్లమ్మ, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జిల్లా అంతట నిర్వహించాలి

**సూర్యాపేట టౌన్ మార్చి 12 మనం న్యూస్:** ఈనెల 19న జరిగే మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... నాటి తెలంగాణ విప్లవ పోరాటంలో ధైర్యంగా పాల్గొని, ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలిచిన వీర వణిత స్వరాజ్యం అని, ఆమెను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో నాయకులు చెరుకు సత్యం, శేఖర్, చంద్ర రెడ్డి, వీరారెడ్డి, లింగయ్య, అంజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

